12

# శ్రీఏసుక్రీస్తు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు ముగ్గురి తత్వముల వివరణ

శ్రీ శేషబాబు గారు శ్రీ యేసుప్రభువు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీమహమ్మద్ ప్రవక్త, శ్రీ పరమేశ్వరుడు మొదలగు అందరి చరిత్రలను పరిశీలించారు. అందరి చరిత్రలు ఆయన్ని బాగా ఆకర్షించాయి. వారిలో శ్రీ యేసుప్రభువు చరిత్ర మరింత బాగా ఆకర్షించింది. ఆయన చరిత్ర భగవంతుని ప్రేమను గురించి తెలుసుకొనుటకు ఒలిచిన అరటిపండు లాంటిది అనేవారు. ఆయన చరిత్రను గమనిస్తే ఆయనలో ఏ లోపం కనిపించదు. ఆయన్ని భగవంతుడు అని నమ్మడం పెద్ద కష్టంగా ఉండదు. అయితే శ్రీ కృష్ణభగవానుని భగవంతునిగా నమ్మడం కొంత కష్టం. ఆయన ఒలవని అరటిపండు లాంటివారు. ఆయనను భగవంతుడు అని నమ్మడానికి కొంత కష్టపడి నమ్మకం కలిగి ఉండాలి. అంటే పండును ఒలుచుకుని తినాల్సి ఉంటుంది. ఇద్దరి రుచి ఒక్కటే అంటే ఇరువురు భగవంతుని వేర్వేరు రూపాలు అనేవారు. ఇంకా ప్రభువు జాలికి, ప్రేమకి ఉందని, ఇట్టి భగవానుని యొక్క అనంతమైన జాలి, ప్రేమలతో నిరాకారంగా ఈ మానవ సమాజాన్ని, ఈ సృష్టిని పరిపాలించే ఒక శక్తి ఉన్నదని తెలుసుకుని చాలా ఆనందించారు.

ఈ విధంగా ఆయన ప్రతిరోజు, ప్రతిక్షణం తనలోని దేహము, మనస్సు, ఆత్మ ద్వారా తన నిజస్థితి ప్రకారం ఏ యే తప్పిదాలు చేస్తున్నానో తెలుసుకుని వాటిని ప్రభువు దగ్గర ఒప్పుకునేవారు. దానితో ఆయనకు విశ్రాంతి ఆనందం కలిగి తన దేహం, మనస్సు, ఆత్మల ద్వారా సత్కర్మలు, సత్యకర్మలు జరిగేవి. అప్పుడు ఆయన ఇవి చేస్తున్నది నేను కాదు, నాలో ప్రభువే ఉండి ఈ కర్మలు చేస్తున్నారు, నాకు ఈ కర్మలు చేస్తున్న శక్తులతో ఎట్టి సంబంధమూ లేదు అని గ్రహించేవారు. తన దేహ, మనో, ఆత్మ స్థితులను, వాటి ద్వారా తాను చేసే దుష్కర్మల గురించి తెలుసుకునేవారు. అయితే వాటివలన తాను పొందవలసిన నరక జీవిత పాపభారాన్ని ప్రభువే నూటికి 99 పాళ్ళు అనుభవించి ఒక్కపాలు మాత్రమే అట్టి బాధ యొక్క రుచిని తనకు చూపిస్తున్నారని, అది కూడా తన నిజస్థితి ముద్రపడడం గురించేనని తెలుసుకునేవారు. దానితో ఆయనలో ఆయనకు తెలియకుండానే ఆత్మవిమర్శ అనే శక్తి మేల్కొన్నది. ఆయనలో మేల్కొనియున్న జాలి అనే శక్తి ఆయన పరిశీలించే వ్యక్తుల పాపభారాన్ని ఈయన దేహం మీద పడేటట్టు చేసి, ఆత్మవిమర్శ వలన కలిగిన ఆయన లాభాన్ని అంటే శాంతి, సుఖం, ఆరోగ్యం, ఐశ్వర్యము, అదృష్టము మొదలైన వాటిని వారికి ప్రసాదించేది. ఇతరుల దేహ, మనో, ఆత్మ సంబంధమైన సంస్కారాలు ఈయనపై పడేసరికి అవి తనవే అనుకుని, వాటి గురించి మరింత తీవ్రంగా దేహ, మనో, ఆత్మ పూర్వకంగా ఆత్మవిమర్శ చేసుకుని, పశ్చాత్తాపపడుతూ, అట్టి పాపాలను క్షమించమని ప్రభువుని వేడుకునేవారు.

continue...

శ్రీ శేషబాబు గారు శ్రీ యేసుప్రభువు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీమహమ్మద్ ప్రవక్త, శ్రీ పరమేశ్వరుడు మొదలగు అందరి చరిత్రలను పరిశీలించారు. అందరి చరిత్రలు ఆయన్ని బాగా ఆకర్షించాయి. వారిలో శ్రీ యేసుప్రభువు చరిత్ర మరింత బాగా ఆకర్షించింది. ఆయన చరిత్ర భగవంతుని ప్రేమను గురించి తెలుసుకొనుటకు ఒలిచిన అరటిపండు లాంటిది అనేవారు. ఆయన చరిత్రను గమనిస్తే ఆయనలో ఏ లోపం కనిపించదు. ఆయన్ని భగవంతుడు అని నమ్మడం పెద్ద కష్టంగా ఉండదు. అయితే శ్రీ కృష్ణభగవానుని భగవంతునిగా నమ్మడం కొంత కష్టం. ఆయన ఒలవని అరటిపండు లాంటివారు. ఆయనను భగవంతుడు అని నమ్మడానికి కొంత కష్టపడి నమ్మకం కలిగి ఉండాలి. అంటే పండును ఒలుచుకుని తినాల్సి ఉంటుంది. ఇద్దరి రుచి ఒక్కటే అంటే ఇరువురు భగవంతుని వేర్వేరు రూపాలు అనేవారు. ఇంకా ప్రభువు ఈ దేహములోనే ప్రత్యక్ష పరచబడుచూ తమ కార్యములను నిర్వర్తించుచున్నారు" అని శ్రీ గురుదేవులు చెప్పియున్నారు. కావున శ్రీ గురుదేవులను నమ్మి కొలిచినచో సమస్త దైవీ స్వరూపములను నమ్మి కొలిచినట్లే అగుచున్నది.

